


# నవభూమి
## జిల్లా అనుబంధం
06 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:3
www.epaper.navabhoomi.in


### ధైర్యంగా పోటీ చేసాం.. ప్రజాక్షేత్రంలో వైసీపీ

# గెలిచింది

- డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టిడిపి నేతలు రాజ్యాంగ విలువలను కాలరాశారు
- విప్‌కు భయపడి. టిడిపి బీఫామ్ ఇవ్వలేదు.ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు
- వైసిపి నెల్లూరు జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున




**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థలో ఇటీవల జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో 12 మంది కార్పొరేటర్లు ఉన్నప్పటికీ.. ధైర్యంగా పోటీ చేసి.. ప్రజా క్షేత్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం నగర కార్యాలయంలో వైసీపీ జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మీడియా సమావేశంలో మాట్లాడారు. నెల్లూరు నగరపాలక సంస్థలో ఇటీవల జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతలు రాజ్యాంగ విలువలను కాల రాశారని విమర్శించారు.రాజ్యాంగంలో ఏ చట్టం ప్రకారం ఒక పార్టీలో గెలిచి.. మరో పార్టీకి వెళ్ళచ్చని రాసి ఉందో..! తెలుగుదేశం పార్టీ నేత,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన కార్పొరేటర్లు.. డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరును.. చుసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై 40 మంది కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారని,రూప్ కుమార్ యాదవ్ ప్రచారం చేస్తున్నారని,అయితే డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బీఫామ్ తో ఎందుకు పోటీ చేయలేక పోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఈరోజు కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన విప్ కు భయపడి మాత్రమే తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇవ్వకుండా పోటీ చేసిన విషయాన్ని అందరికీ తెలుసు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ధిక్కరించి.. ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓట్లు వేసిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో సహా కార్పొరేటర్లు అందరూ చట్టం ముందు దోషులుగా నిలబడతారన్నారు.అనర్హత వేటుకు గురయ్యే రోజులు దగ్గర్లోనే ఉందనే విషయాన్ని విప్ ధిక్కరించిన కార్పొరేటర్లు అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు.పార్టీ పదవుల్లో ఉండగానే.. కార్పొరేటర్లపై అనర్హత వేటు వేయించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవసరమైతే న్యాయ పోరాటం కూడా చేస్తుందన్నారు.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించి రూప్ కుమార్ యాదవ్ మాట్లాడ్డం హాస్యాస్పదమన్నారు.నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్లు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తే.. కనీసం డిపాజిట్లు కూడా రాలేదన్న విషయాన్ని రూప్ కుమార్ యాదవ్ గుర్తుంచుకోవాలన్నారు.మొట్టమొదటి సారిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలిచి ఒక చరిత్ర సృష్టిస్తే.. దాన్ని ఓర్చుకోలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు.చట్టం మీద గౌరవం రాజ్యాంగం గురించి అవగాహన లేని రూప్ కుమార్ యాదవ్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఉండడం దురదృష్టం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడైతే బీఫామ్ ఇచ్చి.. పోటి చేయించలేకపోయిందో అప్పుడే ఆ పార్టీ నైతికంగా ఓటమికి గురైందన్నారు. రాబోయే రోజుల్లో ఒక పార్టీపై గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లే వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానాల నుంచి తీసుకురాబోయే తీర్పు గుణపాఠంగా మారనుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఇద్దరు ఎక్స్ అఫీషయో మెంబర్లు ఉన్నప్పటికీ వారి చేత కనీసం ఓట్లు కూడా వేయించుకోలేదని ఎద్దేవా చేశారు.

## కూరగాయల మార్కెట్‌లో వాహనాల స్టాండ్ ఏర్పాటు చేయాలి



### రాజ్యాంగానికి కట్టుబడి

# పని చేయాలి

- ఆర్.పి.ఐ పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ లాల్ పటేల్
- రాష్ట్ర కార్యదర్శిగా,ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ మాబు
- ఆర్.పి.ఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా::షేక్ మాబు



**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ లాల్ పటేల్ పేర్కొన్నారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ లాల్ పటేల్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన నెల్లూరు జిల్లాకు చేరుకొని.. హెూటల్ లో ప్రత్యేక సమావేశమై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా,ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ మాబును నియమించారు.ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ లాల్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనలో భాగంగా తను నెల్లూరు జిల్లాకు చేరుకొని.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా,ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ మాబును నియమించడం జరిగిందన్నారు.మరి ముఖ్యంగా బహుజనులు, దళిత,ముస్లింలందరూ రాబోయే నెల్లూరు పార్లమెంట్ ఎన్నికల్లో షేక్ మాబుని నెల్లూరు ఎంపిక గెలిపించి.. పార్లమెంట్ కి పంపించాలని కోరారు.షేక్ మాబు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా,ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా తనను నియమించిన.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మోహన్ లాల్ పటేల్ కు ధన్యవాదాలు తెలియజేశారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పి అంజయ్య,రాష్ట్ర అధ్యక్షులు పిట్ట వరప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందు బాలకృష్ణ,జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కుంకుమ అర్చనతో జగన్మాత అవతారంలో దర్శనమిచ్చిన అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

### కుంకుమతో జగన్మాత దర్శనమిచ్చిన అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి





**దెందులూరు. ఫిబ్రవరి 5 నవభూమి** కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను వైభవంగా జరిగుతున్నాయి. శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి బుధవారం వేద పండితులు ప్రధాన అర్చకులు తిప్పాభట్ల సత్యనారాయణ శర్మ అలియాస్ సతీష్ ఆధ్వర్యంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని కుంకుమ అర్చనతో జగన్మాత అలంకరణ చేశారు. ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు . భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటం భక్తుల విశేషంగా ఆకర్షించాయి

# ఎస్ఎంఆర్ అధినేత షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులను భారీ గజమాలతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

**దెందులూరు.ఫిబ్రవరి 5 నవభూమి** శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి సంక్షేమానికి కళావేదిక ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన ఏలూరు నగర మేయర్ మరియు ఎస్ఎంఆర్ సంస్థల అధినేత షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులను శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆలయం ఆవరణలో ఏలూరు కు చెందిన ఎస్ ఎం ఆర్ సంస్థల అధినేత. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అందించిన రూ 5 లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో పెద్ద గా నూతన కళా వేదిక నిర్మాణం పూర్తి అయింది. దీంతో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులను భారీ గజమాలతో ఆలయ కమిటీ సభ్యులు బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు



### ఘనంగా మాజీ ఎంపీ

# మాగంటి బాబు జన్మదిన వేడుకలు

**దెందులూరు. ఫిబ్రవరి 5 నవభూమి** మాజీ మంత్రి . తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి వరలక్ష్మి దంపతుల కుమారుడు మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే. మాజీ ఎంపీ మాగంటి బాబు జన్మదిన వేడుకలు ఏలూరులోని మాగంటి నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చలసాని శ్రీధర్. గుత్తా రాజా. టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ మాట్లాడుతూ నిస్వార్థ ప్రజాసేవకుడు, 100 సంవత్సరాల రాజకీయవారసుడు, అందరికి ఆదర్శప్రాయులు,స్నేహశీలి,ఆపదలో ఉన్నవారికి నేనున్నా అని ఆపన్న హస్తం అందించే వ్యక్తిత్వం కలిగిన మాజీ మంత్రివర్యులు,మాజీ ఏలూరు ఎంపీ మాకు అత్యంత ఆప్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ,వారు నిండు నూరేళ్ళ ఆయరారోగ్యాలతో, సంతోషం గా ఉండాలని పలువురు కోరారు బోడా అనీష్ కుమార్ బిచింతలపూడి నియోజకవర్గ %ఙణ% అధ్యక్షులు.పల్లి శ్రీను బిచింతలపూడి నియోజకవర్గ %ూజ% సెల్ అధ్యక్షులు



నత్తా నాగేంద్ర బాబు బినియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తో పాటు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు

### భీమడోలు గ్రామంలో 7వ తేదీన

# శ్రీ అమ్మవార్ల జాతర మహోత్సవం

- 32 రోజులు పాటు గంగానమ్మ. పోతురాజు బాబు. మహాలక్ష్మమ్మ. మద్దిరావమ్మ జాతర
- 12సంవత్సరాలకు ఒకసారి జరిగే మహోత్సవం





**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** భీమడోలు గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలందరినీ అతివృష్టి . అనావృష్టి బారిన పడకుండా పాడిపంటలతో సుఖసంతోషాలతో చల్లగా చూడాలని భీమడోలు గ్రామంలోని శ్రీ గంగానమ్మ తల్లి. పోతురాజు బాబు, మహాలక్ష్మమ్మ తల్లి ,మద్దిరావమ్మ తల్లి లకు మొక్కుకున్నామని భీమడోలు అమ్మవార్ల జాతర కమిటీ చైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు. సెక్రటరీ యలమర్తి సత్యనారాయణ లో తెలిపారు. ఏడవ తేదీ శుక్రవారం నుండి 32 రోజులపాటు అమ్మవార్ల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహిస్తున్నామని జాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు. టిడిపి జిల్లా అధ్యక్షులు





మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు. పుప్పాల వాసుబాబులు ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస రాజు తెలిపారు. అమ్మవార్ల జాతర ఆలయం వద్ద రూ 5 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు సైతం ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు మంజూరు చేయించి పనులు చేయించడం జరిగిందని వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నామని జాతర కమిటీ కార్యదర్శి యలమర్తి సత్యనారాయణ. చైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు అన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర సక్రమంగా జరగాలని అందరి కుటుంబాల్లో మంచి జరగాలని కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి కృష్ణమోహన్రాజు. జి భాస్కరరావు. ఏ సత్యనారాయణ జాతర కమిటీ సభ్యులు ఉన్నారు

# కూరగాయల మార్కెట్‌లో వాహనాల స్టాండ్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 నవభూమి** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్ వద్ద వాహనాల స్టాండ్ ను ఏర్పాటు చేయాలని ఆత్మకూరు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అధికారులను కోరారు. బుధవారం కూరగాయల మార్కెట్ ను డేవిడ్ రాజు పరిశీలించారు.. మార్కెట్ కు వచ్చే ప్రజలు తమ వాహనాలను రోడ్డుపై అడ్డంగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయడం వల్ల వెనక వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు .మార్కెట్ కు ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలు నిలిపే స్టాండ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే మార్కెట్లో పారిశుధ్య లోపం ఎక్కువగా ఉందని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం సరి చేసేందుకు ఇక్కడ ప్రత్యేకంగా ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు .ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరారు.



## కొత్తగూడెంలో అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం

### థీమ్ అంగన్వాడి అభివృద్ధి దినోత్సవం



**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూనే క్రమశిక్షణతో ఆంగ్ల బోధనను సైతం నేర్పిస్తూ క్రమశిక్షణ నాణ్యమైన భోజనం పాలు గుడ్డు పౌష్టికాహారాన్ని సైతం అందిస్తూ గర్భిణీ బాలింతలకు వైద్య సూచనలు అందిస్తూనే పాలు గుడ్డుతో పాటు మంచి పోషకాహార అందిస్తున్నామని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సంబంధిత అంగన్వాడీ కేంద్రాల్లో అర్హులందరూ వినియోగించుకోవాలని పోతునూరు సెక్టార్ సూపర్వైజర్ కే శ్రీదేవి అన్నారు. ఐసీడీఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల దెందులూరు మండలం, పోతునూరు సెక్టార్, కొత్తగూడెం, కోడ్ నెంబర్:191 అంగన్వాడీ కేంద్రం పరిధిలో థీమ్" అంగన్వాడీ అభివృద్ధి దినోత్సవం" కార్యక్రమము జరిగినది, ఈ కార్యక్రమంలో 0 నుండి 3 సంవత్సరముల పిల్లల తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పిల్లల బరువులు గుర్తించటం ప్రాముఖ్యత, పిల్లల అభివృద్ధి మైలురాళ్ళు ట్రాక్ చెయ్యడం, పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణ గూర్చి తల్లి తండ్రులకు తెలియజేయడమైనది, ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ కే. శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు డి ఝాన్సీ రాణి, కే.వరలక్ష్మి, జి ఎం ఎస్ కే .శిరీష, అంగన్వాడీ సహాయకులు, పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**అమలాపురం. నవభూమి.** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం నుండి ఎం ఎల్ సి గా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమలాపురం ఎం ఎల్ ఏ అయితా బత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. అమలాపురం లో బుధవారం జరిగిన బిజెపి టిడిపి జనసేన కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి విజయమే అందరివిజయంగా భావించి పనిచేయాలన్నారు. ఈసమావేశంలో బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### యేసుక్రీస్తు సువార్త మహాసభలలో పాల్గొన్న

# వందలాది మంది క్రైస్తవులు

- ముగిసిన యేసుక్రీస్తు సువార్త మహాసభలు పాస్టర్ జాన్ వెస్లీ
- ఘనంగా అత్యంత వైభవంగా యేసుక్రీస్తు సువార్త 49వ వార్షికోత్సవ వేడుకలు






**దెందులూరు. ఫిబ్రవరి 5 నవభూమి** జిల్లా స్థాయిలో భీమడోలు దెందులూరు మండలాల పరిధిలోని గుండుగొలను గ్రామంలోని కృపా క్షేత్రములో గత నాలుగు రోజులపాటు యేసుక్రీస్తు సువార్త మహాసభలు అత్యంత వైభవంగా కనుల పండుగ ఏసుక్రీస్తు సువార్త మహాసభలు నిర్వహించారు. మహాసభలలో దైవజనులు పాస్టర్ పి జాన్ వెస్లీ ప్రత్యేక ప్రార్థనలు చేసి మహాసభల్లో పాల్గొన్నారు. దైవజనులు పి యోహాను, సత్యకృప లు మాట్లాడుతూ గత 49 సంవత్సరాలుగా యేసుక్రీస్తు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఈ మహాసభలను నిర్వహిస్తున్నామ న్నారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా దైవవరం కలిగిన అనేకమంది దైవజనులతో వాక్య పరిచర్య చేయడంతో పాటు, అద్భుతమైన స్తుతి ఆరాధన, హృదయాలను కదిలించే వర్తమానాలు, రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు . ఈ మహాసభలకు విచ్చేసే భక్తులందరికీ ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేశారు. ఈ మహాసభలలో పాల్గొని కరుణామయుని కృపా కటాక్షములు సుఖ సంతోషాలతో జీవించి ఆ దేవాది దేవునికి మహిమ కలుగునట్లు ప్రార్థించాలన్నారు. ఈ మహాసభలలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం గాయకులచే అద్భుతమైన స్తుతి ఆలాపనలు ఆలపించారు. తెలిపారు. ప్రసిద్ధ దైవ జనులు ప్రసంగికులుగా రెవరెండ్ పాస్టర్ జాన్ వెస్లీ. పాస్టర్ జ్యోతి రాజు. పాస్టర్ జెర్మియా. పాస్టర్ దేవిడ్. పాల్గొని ప్రత్యేక



ప్రార్థనలు చేశారు. రోగుల కొరకు కష్టాల్లో ఉన్న వారి కొరకు విద్యార్థుల కొరకు గుండుగోలను పోతునూరుతో పాటు భీమడోలు మండలం దెందులూరు మండలం ఏలూరు జిల్లా వాసులందరూ ఏసుప్రభుతో సంతోషంగా మంచి మార్గంలో జీవనం పయనించాలని ప్రత్యేక ప్రార్థన చేశారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున ఈ మహాసభల్లో పాల్గొన్నారు

# పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు కలిగి ఉండేలా చర్యలు

- థీమ్ అంగన్వాడి అభివృద్ధి దినోత్సవం
- దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ
- మంచి పోషకాహారం. ఆంగ్ల బోధన అందించడమే అంగన్‌వాడి కేంద్ర లక్ష్యం

**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు కలిగి ఉండాలని అందరికీ మంచి పౌష్టికాహారం అందించిలని టీచర్లకు సిబ్బందికి అంగన్వాడీ సెక్టర్ దెందులూరు సూపర్వైజర్ చిట్టెమ్మ సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూనే క్రమశిక్షణతో ఆంగ్ల బోధనను సైతం నేర్పిస్తూ క్రమశిక్షణ నాణ్యమైన భోజనం పాలు గుడ్డు పౌష్టికాహారాన్ని సైతం అందిస్తూ గర్భిణీ బాలింతలకు వైద్య సూచనలు అందిస్తూనే పాలు గుడ్డుతో పాటు మంచి పోషకాహార అందిస్తున్నామని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సంబంధిత అంగన్వాడీ కేంద్రాల్లో అర్హులందరూ వినియోగించుకోవాలని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ మాట్లాడుతూఐసీడీఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల మండలం, దెందులూరు సెక్టార్పరిది లో అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఈసీసీజి డే థీమ్" అంగన్వాడీ అభివృద్ధి దినోత్సవం" కార్యక్రమము జరిగినది, ఈ కార్యక్రమంలో 0 నుండి 3 సంవత్సరముల పిల్లల తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పిల్లల బరువులు గుర్తించటం వయసుకు తగ్గ బరువు కలిగి ఉండేలా తల్లిదండ్రులు



కూడా బాధ్యతగా ఉండాలని అంగన్వాడి లో అందించే పౌష్టికాహారం హారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సి సిఈ డే కార్యక్రమంలో భాగంగా పిల్లలకి మంచి మంచి బొమ్మలతో ఆకర్షణీయంగా చూసిన వెంటనే గుర్తుపట్టే విధంగా టీచర్లు మంచి పద్ధతిలో చిన్నారులకు బోధించాలని సూచించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలోని అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించాలని టీచర్లకు సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ సూచించారు.





# జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యంతో జరుగుతున్న ప్రమాదాలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా చర్యలు**

**సత్యనారాయణపురం సమీపంలో జాతీయ రహదారిపై ఇప్పటికి గుంతలు అలాగే ఉన్నాయి**

**జాతీయ రహదారి అధికారులు చర్యలు తీసుకునేనా?**



**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తున్నప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యంగా జాతీయ రహదారిపై ఇప్పటికీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని భీమడోలు మండలం గుండుగోలను గ్రామానికి చెందిన గ్రామం మాజీ ఉపసర్పంచ్. జనసేన కీలక నాయకులు పట్టాభి అభ్యుదయ సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి కాళీ బాబు రాతపూర్వకంగా గత సంవత్సరం అక్టోబర్లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అయితే 16వ నెంబర్ జాతీయ రహదారి గుండుగోలనుండి దెందులూరు వచ్చే జాతీయ రహదారిలో సత్యనారాయణపురం సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద గుంట ఏర్పడి ప్రమాదాలకు బారిన పడుతున్నారని జాతీయ రహదారి అధికారులు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించినప్పటికీ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పనులు చేశారని ఇప్పటికీ కొన్నిచోట్ల గోతులు అలాగే పడి ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించి జాతీయ రహదారిపై రోడ్డుమీద గుంతల వలన ప్రమాదాలు జరక్కుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించాలని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జనసేన నాయకులు పట్టాభి అభ్యుదయ సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి కాళీ బాబు కోరారు

# మంత్రి ఆనంని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆనంద్‌తో మంత్రి ఆనం పలు విషయాలపై చర్చించారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా చేరువయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు.జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేయాలని కోరారు.జిల్లాలో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు,పెండింగ్ పనులు, సోమశిల ప్రాజెక్టు సంబంధిత పనులు, ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రధానంగా విద్యారంగంలో రానున్న నూతన విధానాలపై చర్చించారు.ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.



**దోసపాడు దళితుల అసైన్మెంట్ భూములను**

# భూస్వాములు కట్టబెట్టే విధంగా..

- వ్యవహరిస్తున్న మండల రెవెన్యూ శాఖ అధికారుల చర్యను తప్పుపట్టిన
- వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి పి.రామకృష్ణ





**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** పేదల భూములు భూస్వాములకు ఎలా చెందుతాయనీ రెవెన్యూ అధికారులు ప్రశ్నించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రెస్ న్యూస్, దెందులూరు 5:-పేదల భూములను భూస్వాములకు కట్టబెట్టే విధంగా మండల రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ మరియు దోసపాడు భూ పోరాట కమిటీ ఆరోపించింది. ఈ సందర్భంగా బుధవారం నాడు దోసపాడు భూ పోరాట కమిటీ సమావేశం పి. ఆనందరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ దోసపాడు దళితులు, పేదలు గత కొంతకాలంగా వారి యొక్క అసైన్మెంట్, సీలింగ్ భూములు కోసం పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. సీసీఎల్ ఏ కోర్టు నోటీసులు ఇచ్చి తప్పనిసరిగా హాజరు కావాలి అని చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా అధికారులకు పదేపదే వినతులు ఇచ్చి, కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరిగిన నేటికీ న్యాయం జరగలేదన్నారు. మండల రెవెన్యూ శాఖ అధికారులు తప్పుడు నోటీసులు ఇస్తూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ సీసీఎల్ఏ కోర్టుకు రావాలని బలవంతం చేయడం దుర్మార్గమన్నారు. భూస్వాములు ఇచ్చే లంచాలతో దళితులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఈ నెల నాలుగో తారీఖు సిసిఎల్ఏ కోర్టు ఉందని మీ గ్రామం నుంచి భూముల కోసం పోరాడుతున్న వారందరూ రావాలని పేదలందరికీ నోటీసులు ఇస్తే పేదలందరూ సిసిఎల్ ఏ కోర్టుకు వెళ్ళగా ఇదే మాకు సంబంధించినది కాదు అని సీసీఎల్ఏ చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. దీన్నిబట్టి మండల రెవెన్యూ శాఖ అధికారులు అసలైన పేదలకు న్యాయం చేయాల్సింది పోయి భూస్వాములు పక్షాన కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. లంచాలను దిగమింగుతూ రికార్డులను తారుమారు చేస్తూ చివరికి అసైన్డ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ లో కూడా భూస్వాములు లంచాలతో అధికారులు మభ్యపెడుతూన్నారని విమర్శించారు. పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, సీసీఎల్ఏ కోర్టు నోటీసులు ఇవ్వటంతో పాటు మీరందరూ కోర్టు హాజరు కావాలని చెప్పడం దానికి స్వయంగా మండల రెవెన్యూ శాఖ అధికారి తాసిల్దార్ హాజరు కావడం బట్టి చూస్తే భూస్వాములు చెప్పు చేతుల్లోనే రెవెన్యూ శాఖ అధికారులు పనిచేస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. అనేక మార్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి జిల్లా కలెక్టర్ ఈ సమస్యలో జోక్యం చేసుకొని మరియు స్థానిక ఎమ్మెల్యే ఈ వ్యవహారంలో అసలైన బాధితుల పక్షాన నిలబడాలని కోరారు. లేనిపక్షంలో పేదల భూముల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందని వాళ్లకండగా అండదండలతో వ్యవసాయ కార్మిక సంఘం తోడు ఉంటుందని రాబోయే కాలంలో జరిగే పరిణామాలకు మండల జిల్లా రెవెన్యూ శాఖ అధికారుల బాధ్యత వహించాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. ఇలాంటి తప్పుడు నోటీసులు ఇచ్చి పేదలను భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూ పోరాట నాయకులు జాన్ రాజు, లాజర్ మణి, ఏసుమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది**

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కళ్యాణోత్సవం





**సఖినేటిపల్లి ఫిబ్రవరి 5:** సాగర సంగమం సముద్ర తీరంలో ప్రముఖ పుణ్య క్షేత్రం అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి తిరుకళ్యాణోత్సవాలలో రెండో రోజైన బుధవారం సుమారు 5వేల మంది భక్తులు స్వామివారి సందర్శించుకున్నారని డివిజనల్ రెవెన్యూ అధికారిని కే మాధవి తెలిపారు.. పాత్రికేయులతో బుధవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాయంత్రం నాలుగు గంటలకు గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం సాయంత్రం ఏడు గంటలకు పుష్పక వాహనంపై గ్రామోత్సవం ఊరేగింపు కార్యక్రమాలు అర్చకులు వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ ఘనం గా నిర్వ హించారన్నారు. దేవ దేవుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి తిరు కల్యాణోత్సవాలలో పది రోజులు పాటు భక్తు లకు త్రాగునీరు భోజన వసతులను సంపూర్ణంగా కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా జిల్లా యం త్రాంగం జిల్లా కలెక్టర్ వారి పర్యవేక్షణలో అన్ని ఏర్పా ట్లు చేయడం జరిగిందని తెలిపారు భక్తులు కల్యా ణోత్సవాలను తిలకించి స్వామివారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు. ఈ నెల ఏడో తేదీ శుక్రవారం రాత్రి ముఖ్య ఘట్టమైన కళ్యాణోత్సవాన్ని తిలకిం చేందుకు వీలుగా టిక్కెట్ల ను ఆలయ ప్రాంగణం లోని విక్రయించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణం టిక్కెట్లను 7 తేదీ శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి విక్రయిస్తారని టికెట్ ధర 200 రూపాయలని ఆర్డీవో తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పా టు చేయడం జరిగిందని భక్తులకు సమస్యలు ఉ త్పన్న%శీ% అయినట్లయితే టూరిజం గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమెండ్ కంట్రోల్ హెల్ఫ్ లైన్ 08862243500 కు ఫోన్ చేసి సంప్రదించి పరిష్కా రాలు పొంద వచ్చునని ఆమె తెలిపారు. పాత్రికే యుల సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ డి. బాలాజీ, సఖినేటిపల్లి తహసీల్దార్ ఎం. వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా

# అనంతను తయారు చేయడమే లక్ష్యం

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్
- బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేయాలి





**అనంతపురం నవభూమి :** ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతపురం జిల్లాలో తయారు చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ



ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం సహకార శాఖ బి.రాజశేఖర్ ఐ.ఏ.ఎస్, ఎపి. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ %ంద% సెరికల్చర్ డా. కే.శ్రీనివాసులు ఐఏఎస్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు ఐ.ఎఫ్.ఎస్., జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విగ్నేష్ అప్పవు ఐ.ఎఫ్.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ బయో టెక్నాలజీస్, సీనాగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిజిటల్ గ్రీన్, సంకల్ప్ రిటైల్ స్టోర్, రామ డ్రిప్ సిస్టమ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బాయర్ క్రాఫ్ సైన్స్ లిమిటెడ్, జీఎం పవర్ సిస్టమ్స్, ఎకో జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇఫ్కో, ఫసల్, మొబిటెక్ వైర్లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఫిమ్ ఇరిగేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు తమ ఉత్పత్తులను స్టాల్స్ నందు ప్రదర్శించగా, వారి ఉత్పత్తులు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఆ సంస్థల ప్రతినిధులు మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, వ్యవసాయం %ంద% సహకార శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ, జిల్లా కలెక్టర్ లకు వివరించారు..ఈ కార్యక్రమంలో వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఐఆర్టిఎస్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆఫీసర్ అనితా బారక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి స్ఫూర్తి అని, ఈ కార్యక్రమాన్ని రైతులకు అంకితం చేస్తున్నామన్నారు. రైతాంగం జీవితంలో మార్పు తీసుకురావాలని తమ ప్రధాన ఉద్దేశం అని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ ని అభినందిస్తున్నానన్నారు. ఒక చిన్న ప్రయత్నంతో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని మొదలుపెట్టామని, దాదాపు 64 సంస్థలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయన్నారు. జిల్లా రైతాంగానికి బాసటగా నిలబడడమే తమ ఉద్దేశమని, ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలో 14 స్థానాలకు అన్ని స్థానాలకు గెలిపించిన రైతాంగానికి తాము అండగా ఉంటామన్నారు. నారు పోసే దగ్గర నుంచి పంట ఉత్పత్తులను నమ్ముకునే వరకు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో మిరప, దానిమ్మ, సీతాఫలం లాంటి 24 పంటలు పండిస్తున్నారని, రైతు కష్టపడి పంట పండిస్తే సరైన మద్దతు ధర దక్కడం లేదని, వారిని ఆదుకుంటామన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యం అని, బ్రాండ్ అనేది చాలా ముఖ్యమని, బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేస్తామన్నారు. ఉద్యాన పంటల సాగులో బ్రాండ్ అనంతను సృష్టించాలన్నారు. పంటల నాణ్యత మరింత పెరగాలని, మంచి విత్తనాలు ఎన్నుకోవాలని, ఎగుమతి చేయడం చేయాలన్నారు. అరటి ఎగుమతి జరగాలని, ఇప్పటికే ట్రైన్ ల ద్వారా అరటిని ఎగుమతి చేస్తున్నారని, జిల్లా బ్రాండ్ ను సృష్టించడం చేయాలన్నారు. ఢిల్లీకి వెళితే మన జిల్లా కర్బూజాకు మంచి గుర్తింపు ఉందని, అలా సహజంగానే కర్బుజాకి బ్రాండింగ్ వచ్చిందన్నారు. మన జిల్లా ఉత్పత్తులు ఎక్కువ రోజులు నిలబడతాయన్నారు. ఇంతకుముందు 1995 – 96లో మొదటిసారి డ్రిప్ ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చాయని, అయినా ముందుకు వెళ్ళామని, గత నాలుగేళ్లుగా డ్రిప్ పంపిణీ ఆగిపోయిందని, మళ్లీ తాము ప్రవేశపెడుతున్నామని, ఉరవకొండలో సామూహిక ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 50,000 ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు భారాన్ని తగ్గించి ఆదాయం పెంచి ముందుకు తీసుకోవడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆటోమేటిక్ వాల్వ్ సిస్టంలు, డ్రిప్, ఇతర పరికరాలు రైతులకు విస్తృతంగా అందిస్తామన్నారు. మెరుగైన టెక్నాలజీ ద్వారా రైతు శ్రమ తగ్గించి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తమది రైతుల ప్రభుత్వమన్నారు. గత పాలకులు 9.74 లక్షల కోట్లు అప్పు పెట్టిపోయారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఏడు నెలల్లో ఎన్నో ఇబ్బందులు పడినా కోలుకుంటున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తొందర్లోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని, హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకువస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక గంపమన్ను కూడా ఎత్తివేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నామని, ఒక్క సీజన్లోనే హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు చేపడతామన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి నీళ్లు ఇవ్వాలనే తమ లక్ష్యమని, హంద్రీనీవా కాలవ వెడల్పు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతపురం జిల్లా ఫ్రూట్ బాల్ ఆఫ్ ఇండియా గా మారుతుందని, ఖచ్చితంగా మీ పెట్టుబడులకు విలువ పెరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతు జీవితంలో మార్పు చేస్తున్నామన్నారు. షేర్ మార్కెట్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రానున్న కాలంలో ఉద్యాన పంటలలో ఐటీ ఉద్యోగులు కూడా పెట్టుబడులు పెడితే మరిన్ని లాభాలు వస్తాయని, ఆ దిశగా ఐటి ఉద్యోగులు ముందుకు రావాలన్నారు.

**జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం : జిల్లా ఇన్చార్జ్ మంత్రి** రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతు టీజీ.భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చనాయుడు, జిల్లా కలెక్టర్ చాలా కృషి చేశారన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాలు మరియు ప్రోత్సహకాల గురించి అధికారులు, ఈ సమ్మేళనంలో పాల్గొన్న వక్తల ద్వారా రైతులు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకుగాను కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా దావోస్ పర్యటనలో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు తీవ్ర కృషి చేశారని, దీని ద్వారా రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమ్మేళనంలో చేసుకున్న ఎంఓయుల ద్వారా రైతులు ఇప్పటినుంచి సంవత్సర కాలంలో మెరుగైన ఫలితాలు చూడగలుగుతామన్నారు.

**ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలి : ప్రభుత్వ విప్** రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా దశాబ్దాల కాలంగా పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయి లాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు 2014 – 19 మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. దానివల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడికి వచ్చి ఉత్పత్తుల కొని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయిస్తున్నారన్నారు. కొద్దిరోజుల కిందట తాడిపత్రి నుంచి బనానా రైలు పంపించడం జరిగిందని అనేక ఆవిష్కరణలు జరిగితే తప్ప ఉద్యాన పంటలకు అధిక ధరలు లభించే పరిస్థితి లేదన్నారు. ఇక్కడి నుంచి బెంగళూరు, హైదరాబాదు తదితర మార్కెట్లకు కాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలని, దాని ద్వారా రైతులకు అధిక ధరలు లభించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం %ంద% సహకార శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ జిల్లా కలెక్టర్ గా పని చేశారని, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర యువ అధికారుల టీం ఉందని, అనంత రైతుకు అంతర్జాతీయ మార్కెట్లో అధిక ధర లభిస్తుందని తాము నమ్ముతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సీఎం అయ్యారని, జిల్లా రైతాంగానికి డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. జిల్లాపై, రాయలసీమపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి మంత్రిగా ఉన్నారని, జిల్లా ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్నారు. పంట కోత తర్వాత మార్కెట్ కు తరలించే సమయంలో ఉన్న గ్యాప్ ను తొలగించాలని, ఉద్యానవన క్షేత్రానికి అనంతపురం జిల్లా పేరు మోసేలా అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెయిన్, ఆల్గా ఎనర్జీ వైస్ ప్రెసిడెంట్ దేబబ్రత సర్కార్, వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ హెడ్ డా.రవీంద్ర, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో తరగతులు తొలగించవద్దు

### తల్లిదండ్రుల ఆందోళన



**ఆత్మకూరు ఫిబ్రవరి 5 నవభూమి** పాఠశాలలో 3,4,5 తరగతులను తొలగించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడతారని అందువల్ల అలాంటి కార్యక్రమం నిర్వహించవద్దని ఆత్మకూరు మునిసిపల్ పరిధిలోని 17వ వార్డు ఎంపీయూపీ పాఠశాల తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 17వ వార్డులోని ఎంపీ యూపీ పాఠశాల ఉన్న మూడు నాలుగు ఐదు తరగతులను తొలగించి ఉన్నత పాఠశాలకు తరలించాలని చూడడం అన్యాయం అని వారు నిరసన తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

## సంఘంలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు

### 40 బైకులు 6 ఆటోలు సీజ్

### తిరుమల తిప్పలో 400 ఇళ్లు తనిఖీ

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 నవభూమి** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని సంగం మండల కేంద్రంలో బుధవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తిరుమన తిప్ప ఎస్టి కాలనీలో ఆత్మకూరు డి.ఎస్.పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మకూరు సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్లు గంగాధర్, వేమారెడ్డి ఐదు మంది సబ్ ఇన్స్పెక్టర్లు 40 మంది పోలీసులు కార్టన్ చర్చ్ నిర్వహించారు. సంగం, కార్టన్ చర్చ్ లో ఎలాంటి ఆధారాలు లేకుండా నడుపుతున్న 40 బైకులు, ఆరు ఆటోలు గుర్తించి సీజ్ చేశారు. రోడ్డు భద్రతా నేరాల నియంత్రణ మహిళల రక్షణ చట్టాలపై డిఎస్పి వేణుగోపాల్ ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని డీఎస్పీ వేణుగోపాల్ హెచ్చరించారు.









### ముస్లిం మైనార్టీలకు కష్టం వస్తే నిలబడే

# ఏకైక నాయకుడు 'ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్'

- హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలవడం రూరల్ నియోజకవర్గం ప్రజల అదృష్టం
- మస్ జిద్- ఏ- యాకుబ్ ని ముస్లిం సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- మస్ జిద్- ఏ- యాకుబ్ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మస్ జిద్- ఏ- యాకుబ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి









**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::**ఎన్ ఆర్ సి, సిఏఏ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీ మహిళలు,ముస్లిం మత పెద్దలు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు,పోరాటాలు చేస్తుంటే.. ఆ సమయంలో ఏ ఎమ్మెల్యే కూడా ముస్లిం మైనార్టీలకు అండగా రాలేదని.. ముస్లిం మైనార్టీలకు కష్టకాలంలో నేనున్నానంటూ.. ముందుకొచ్చి.. భరోసా ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని.. ఇటువంటి ఎమ్మెల్యే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలవడం రూరల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీల అదృష్టమని తెలుగుదేశం పార్టీ 30వ డివిజన్ ఇంచార్జ్ ఆషిక్ అలీఖాన్ పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ ప్రాంతంలో ఎంప్లాయిస్ కాలనీ దగ్గర నూతనంగా నిర్మించిన మస్ జిద్- ఏ- యాకుబ్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని.. ముస్లిం మత పెద్దలు,స్థానిక నాయకులతో కలిసి మస్ జిద్- ఏ- యాకుబ్ ను ప్రారంభించారు.మస్ జిద్ ఏ యాకుబ్ ప్రారంభానికి విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మౌలానా షేక్ అహ్మద్ మోహిద్దీన్ ప్రత్యేక దువా చేశారు.ఈ సందర్భంగా 30వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆషిక్ అలీ ఖాన్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు ప్రాంతంలో ఎంప్లాయిస్ కాలనీ దగ్గర నూతనగా నిర్మించిన మస్ జిద్- ఏ- యాకూబ్ ప్రారంభానికి విచ్చేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మసీద్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ముస్లిం సోదరులు అందరూ మస్ జిద్- ఏ- యాకూబ్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ఇక్కడ త్వరలో ఉర్దూ మదర్సని నిర్మిస్తామని.. మదర్స నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 30,31,32వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు,తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సాబీర్ ఖాన్,శంషుద్దీన్, రియాజ్,ఖాజా మస్తాన్,మసీద్ స్థలం దాత గౌస్ మొహిద్దిన్,మౌలానా షేక్ అహ్మద్ మొహిద్దిన్, ముత్తవలి షేక్ బాబు,జమీర్,కలాం,మునీర్, షఫీ,లియా,నజీర్ భాష,స్థానిక ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కనీస మద్దతు ధర లభించేలా పర్యవేక్షించాలి

**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర తగ్గకుండా విక్రయించుకునేలా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు.కలెక్టరు వారి చాంబర్లో వ్యవసాయ అనుబంధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా త్వరలో మొదలుకానున్న ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర దక్కేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు.ఈక్రాప్‌ను ఈనెల 25లోగా పూర్తి చేయాలన్నారు.సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలురైతులకు అవసరమైన బ్యాంకు రుణాలను మంజూరు చేయించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా జిల్లా సహకారశాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీల్లో పురుగుమందు రహిత వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.త్వరలో దగదర్తిలోని పిఏసిఎస్‌లో పురుగుమందు రహిత వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిసివో గుర్రప్ప కలెక్టర్‌కు తెలిపారు.పైలెట్ ప్రాజెక్టుగా మార్కెటింగ్‌శాఖ పరిధిలో ఒక గోడౌన్, సహకారశాఖ ఆధ్వర్యంలోని ఒక గోడౌన్‌ను జాతీయ గోదాముల అభివృద్ధి ప్రాధికార సంస్థ, న్యూఢిల్లీ వారి గుర్తింపు పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.దీని ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలున్నాయని కలెక్టర్ చెప్పారు. విడతలవారీగా అన్ని గోడౌన్లకు ఈ గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్, సహకారశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఐదువేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యంగా కాగా ఇప్పటికే మూడువేల ఎకరాల్లో డ్రిప్ పరికరాలు అమర్చినట్లు ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన 2వేల ఎకరాల డ్రిప్ పరికరాల ఏర్పాటు లక్ష్యాన్ని త్వరగా అధిగమించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధశాఖలన్నీ రైతులకు మేలు జరిగేలా నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి,మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు,డిసివో గుర్రప్ప,పశుసంవర్ధకశాఖ జెడి రమేష్‌నాయక్,జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి,ప్రకృతి వ్యవసాయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలకొండయ్య,మార్కెటింగ్‌శాఖ ఎడి అనిత,మార్క్‌ఫెడ్ డిఎం పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న..

### ఏపీ స్టేట్ తూర్పు కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు పలువురు టిడిపి నేతలు



**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** జిల్లాలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు. కాపు సంఘం నేత మరియు టిడిపి సీనియర్ నాయకులు అడపా రాఘవ. బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు. టిడిపి నాయకులు పంది ఆంజనేయులు. మరియు పలువురు నాయకులను గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన టిడిపి నాయకులను ఆలయ కమిటీ టిడిపి విభాగం నాయకులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారుల

## అనంతను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### సీఎంకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం జనవరి 05 నవభూమి** ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్ గా గుర్తుంపు పొందిన మన అనంతపురాన్ని హార్టికల్చరల్ రంగంలో మరింత అభివృద్ధి చేయుటకు పునాధిగా హార్టికల్చర్ కాన్క్లేవ్ కి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు కి, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ కి, జిల్లా ఇంచార్జి మంత్రి భరత్ కి ,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు అయినప్పటికీ జిల్లాలో రైతులు పండ్ల తోటలు సాగు చేయడానికి ముందుకు వస్తున్నారని అనంతపురం జిల్లాకు కృష్ణా జలాలు రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి చెరువుకు హంద్రీనీవా ద్వారా నీరు ఇవ్వడంతో భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల రైతులు పండ్ల తోటలపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేయడానికి రైతులు సిద్ధంగా ఉండడంతో ఇటీవల తాడిపత్రిలో అరడ పండ్లు ఎగుమతి చేయడానికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమను రతనాలసీమగా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతపురం జిల్లా ను సస్యశ్యామలం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. త్వరలో హార్టికల్చర్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు



**మాడుగుల ఫిబ్రవరి 5 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక దేవి ఆలయం వద్ద బుధవారం ప్రకృతి వ్యవసాయ తో పండించిన కాయగూరలు ఆకుకూరలు ఆర్గానిక్ బెల్లాలను స్టాల్సు లా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల తో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు. వీటిని ఎటువంటి రసాయనాలు వాడకుండా కేవలం ప్రకృతి వ్యవసాయం తోనే పండిస్తున్నామని అన్నారు. ఈ ఆకుకూరలు కూరగాయలు లను ప్రతి ఒక్కరు వాడటం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### పార్టీ మారిన కౌన్సిలర్లు పదవులకు

# రాజీనామా చేయాలి

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే రూ.కోట్లతో అభివృద్ధి
- వెన్నుపోటు దారుల మాటలు అర్ధరహితం
- అధికారం కోసం దొడ్డిదారి తొక్కడం సరికాదు
- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరిచలపతిరావు




**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::** వైఎస్సార్‌సీపీ గుర్తుతో ఎన్నికల్లో గెలుపొంది నేడు అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ మారిన వారు మాట్లాడుతున్న మాటలు అర్ధరహితమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరిచలపతిరావు అన్నారు. బుధవారం కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన బుచ్చిరెడ్డిపాళెం,కొడవలూరు, విడవలూరు మండలాల పార్టీ కన్వీనర్లు, బుచ్చి నగర పంచాయితీ కౌన్సిలర్లతో కలసి నెల్లూరునగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బుచ్చినగర పంచాయితీలో జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికలో తమ పార్టీ జారీ చేసిన విప్‌ను కొంత మంది కౌన్సిలర్లు దిక్కరించారని, వారందరిపైన అనార్హత వేటు వేయాలని అధికారులను కోరడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ గుర్తుపై గెలుపొంది అధికార పార్టీకి మద్దతు తెలిపిన కౌన్సిలందరూ తమ పదవులకు రాజీనామా చేయాలని అలా కాకుండా కొనసాగడం సరికాదన్నారు. పార్టీలో చేరి పదవులు పొందడంతో పాటు వారి పనులు చక్కపెట్టుకుటున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోవడంతో మరలా టీడీపీలోకి వెళ్లి వారి స్వలాభం కోసం,అధికార పార్టీ నేతల వద్ద మెప్పు పొందేందుకు తమ వైఎస్సార్‌సీపీ నేతలు కాకాణిగోవర్ధన్‌రెడ్డి,నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వంశీధర్‌రెడ్డి ప్రస్తుతం తిరుగుతున్న కారు విడవలూరులోని ఎస్టీవర్గానికి చెందిన వ్యక్తికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సదరు కారుకు ఉన్న ఎల్లో నెంబర్‌ప్లేట్‌ను తొలగించి వైట్ నెంబర్‌ప్లేట్ వేసుకుని దర్జాగా తిరుగుతున్నారని దీనిని ఆర్టీఓ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారం కోసం దొడ్డిదారి తొక్కడం సరికాదని.. ధైర్యం ఉంటే పార్టీకి,పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలో పాల్గొని ప్రజాభిమానంతో గెలుపొంది అప్పుడు మాట్లాడితే బాగుటుందని హితవు పలికారు. తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కోవూరు ప్రసన్నకుమార్‌రెడ్డి 2012లో తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరి తిరిగి మరలా ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి అని.. మీలాగ ఒకపార్టీ గుర్తుపై గెలిచి పదవిలో కొనసాగుతూ పదవికి రాజీనామా చేయకుండా వేరే పార్టీలో కొనసాగడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇలా వ్యవహరిస్తున్న వారు తమ నేతలు గురించి మాట్లాడే అర్హత లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎన్ఎంసీ డిప్యూటి మేయర్ రూపుకుమార్‌యాదవ్‌నుద్దేశించి హితవు పలికారు. తమ పార్టీ ప్రభుత్వ హయాంలో కోవూరు నియోజకవర్గంలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా కోట్లాదిరూపాయలతో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు కళ్లకు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు విసుగెత్తిపోయారని భవిష్యత్తులో ప్రస్తుతం అధికార పార్టీలో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులకు సరైన గుణపాఠం చెబుతారన్నారు. ఎస్టీకి ఉన్న కోవూరు ఎఎంసీ అధ్యక్ష పదవిని ప్రభుత్వం ఎస్సీకి కేటాయిస్తే దీనిని కోవూరు ఎమ్మెల్యే ఓసీకి మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓట్లు వేసి గెలిపించిన అట్టడుగు వర్గ ప్రజలను ఆదరించాలన్న విషయాన్ని కోవూరు నియోజకవర్గ శ ా స ్ న స ్ బ ు ్ య ం ా ల ు గుర్తించాలన్నారు. ఈసమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు మేనకూరు సీతారామిరెడ్డి, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయ్‌కుమార్, మండల కన్వీనర్లు సతీష్‌రెడ్డి,షాహుల్, శేషగిరిరావు,నవీన్‌రెడ్డి,పలువురు బుచ్చి నరగ పంచాయితీ కౌన్సిలర్లు%అ% పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభూమి** : ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశం హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యల గురించి నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్లలో ఎమ్మెల్సీ ఎన్నికలు 12 మండలాల్లో జరుగుతాయని ఆయన చెప్పారు. ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాకు సంబంధించి 12 మండలాల్లో ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని అని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పరిధిలోని 12 మండలాల్లో మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని ఆయన తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పగడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన నోడల్ ఆఫీసర్లు వారికి అప్పజెప్పిన బాధ్యతలను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. బాపట్ల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 12 మండలాలలో 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు 24వేల 440 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన చెప్పారు. వీరిలో పురుషులు 15వేల 292 మంది,మహిళలు 9వేల150 మంది థర్డ్ జెండర్ ఐదుగురు ఉన్నారని ఆయన తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మోటారు వెహికల్స్ దొంగల అరెస్టు



**అమలాపురం పిబ్రవరి 5 .నవభూమి.**పలు ప్రాంతాల లో మోటారు వాహనాలను చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు అమలాపురం డి వై యస్ పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. అమలాపురం లో బుధవారము విలేకరుల సమావేశంలో వెల్లడించారు మేకల వీర వెంకట శ్రీరామూర్తి వీరమల్లు తరుణ్ శశి కుమార్. దొంగ లోకేష్ లను అరెస్టు చేసి వారినుండి 13 మోటారు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. చోరికి పాల్పడిన వారిని పట్టుకోవడంలో విధి నిర్వహణలో ఎంతో చాకచక్యంగా కృషి చేసిన అమలాపురం రూరల్ సి ఐ డి ప్రశాంతకుమార్ ఎస్ ఐ శేఖర్ బాబు క్రైమ్ సిబ్బందిని డి ఎస్ పి అభినందించారు .

## బస్సులు వెళ్లేందుకు స్థల పరిశీలన చేసిన ఆర్డీవో



**మాడుగుల ఫిబ్రవరి 5 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కు రొడ్డును పరిశీలించారు.ఈ రోడ్డు మీదుగా విశాఖ నుంచి పాడేరు కు వెళ్ళే ప్రతి బస్సు మాడుగుల మీదుగా వెళ్లేందుకు అవసరమైన రోడ్డు ఏర్పాటు కోసం బుధవారం నర్సీపట్నం ఆర్డీవో వీవీ.రమణ స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణం లో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తహసిల్దార్ రమాదేవి కి పూర్తి గా స్థలాన్ని పరిశీలించి రోడ్డు ఏవిధంగా వేయలో సర్వే చేసి నివేదిక అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , తహసీల్దార్ కె.రమాదేవి , మాడుగుల విఆర్వో వెంకట స్వామి ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళ డబ్బు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తిలు



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 05 (నవభూమి ):**పొదుపు లక్ష్మి మహిళా బెనకమ్మ, డబ్బును గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం స్టేట్ బ్యాంక్ లో ప్లాస్టిక్ సంచి కట్ చేసి 50 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు. ఎమ్మిగనూరు పట్టణంలోఎస్బిఐ అగ్రికల్చర్ కమర్షియల్ బ్యాంకు ఎమ్మిగనూరు బ్రాంచ్ లో గుర్తుతెలియని వ్యక్తులు పెద్దకడుబూరు మండలం మురవాణి గ్రామానికి చెందిన మేరీ పొదుపు లక్ష్మీ గ్రూప్ సభ్యురాలు బెనకమ్మ, నుండి 50 వేల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. స్వయం సహాయక సంఘం బ్యాంకు లింకేజ్ అప్పును మురవాణి బెనకమ్మ,వ్యక్తిగత అకౌంట్ కి జమ చేశారు. ఆమెకు జమ అయిన 50వేల రూపాయలను బుధవారం బ్యాంకులో డ్రా చేసి ప్లాస్టిక్ సంచి పెట్టుకున్నారు. తీరా బయటికి వచ్చి చూసేసరికి ప్లాస్టిక్ సంచిను కట్ చేయడం చూసి ఖంగుతింది. బాధ్యతరాలు బ్యాంకు ఎదుట కూర్చుని లబోదిబో అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి సంఘటనలు పురుద్దానం కాకుండా పకడ్బంది గా బ్యాంకు వరకు చర్యలు చేపట్టాలని బ్యాంక్ ఖాతాదారులు తెలిపారు.

### ప్రమాదాల నివారణ

# అవగాహనతోనే సాధ్యం

- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్‌డూడి
- ప్రమాదాల నివారణపై బాపట్ల పట్టణంలో ర్యాలీ






**బాపట్ల - నవభూమి :** రహదారులపై ప్రమాదాల నివారణ అవగాహనతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా బాపట్ల పట్టణంలో బుధవారం అవగాహన ర్యాలీ జరిగింది.జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిధులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు సాగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,ఎస్పీ తుషార్ డూడి అగ్రభాగాన నిలవడంతో ప్రత్యేకత సంతరించుకుంది.హెల్మెట్ ధారణ-ప్రాణానికి రక్షణ,అతివేగం-పొంచి ఉన్న ప్రమాదం అంటూ పోలీసులు,డ్రైవర్లు ప్లకార్డులు చేతబూని నినదించారు.రవాణా శాఖ సిబ్బంది, పోలీసులు,డ్రైవర్లు కలసి మానవహారం నిర్వహించారు.అనంతరం డ్రైవర్లతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.వాహనాలు నడిపే వారంతా రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ చెప్పారు.రహదారిపై వెళ్లేటప్పుడు మీ భద్రతతో పాటు ఎదుటివారి భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన సూచించారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు.మీ వాహనాలను నడపడానికి ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు ఇవ్వరాదన్నారు. గంజాయి,మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు.అతివేగ ప్రయాణం ప్రమాదకరమన్నారు.చట్టాలపై అవగాహన ఉండాలన్నారు.ద్విచక్ర వాహనమైతే హెల్మెట్ ధరించాలని,కారు ప్రయాణమైతే సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే యువత జాగ్రత్తలు పాటించాలన్నారు.డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు.రాత్రివేళల్లో వాహనాలు నడిపేవారు తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు.ప్రమాదకరమైన మలుపుల వద్ద రహదారులపై హెచ్చరిక బోర్డులు గమనించి ప్రయాణించాలన్నారు. ప్రమాదాలు నివారించడానికే ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.- ప్రమాదాలు నివారించడానికి రహదారి భద్రత నియమాలను పోలీసులు నిత్యం అమలు చేస్తూనే ఉన్నారని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. రహదారులపై అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.ఆ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు నష్టపోతున్నాయనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.బాధిత కుటుంబాలకు జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరన్నారు.ప్రజల్లో మరింత అవగాహన కల్పించడానికే ప్రతి ఏటా రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తుంటామన్నారు. రహదారి భద్రత నియమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని ఆయన కోరారు.చిన్నహెల్మెట్,సీట్ బెల్ట్ ప్రమాదాలలో ప్రాణాలను కాపాడతాయని,కుటుంబమంతా రోడ్డున పడకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్,రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,ఎంవీఐలు, పోలీస్ అధికారులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సైనికులకు కేటాయించిన

# భూములకు ఎన్‌ఓసిలు జారీ చేయాలి

- మాజీసైనిక సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల -నవభూమి :** మాజీ సైనికులకు కేటాయించిన భూములు పది సంవత్సరాలు దాటితే వెంటనే ఎన్‌ఓసిలు జారీ చేసి ఆదుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో మాజీ సైనికులకు కేటాయించిన భూములకు 10సంవత్సరాలు దాటితే ప్రభుత్వాలు ఎన్‌ఓసి ఇవ్వాలన్నారు.ప్రభుత్వ ఆదేశాలు స్పష్టమైన హామీ ఉన్నప్పటికీ కొన్ని జిల్లాలలో అధికారులు వాటిని పాటించకుండా,మాజీ సైనికులను,మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఎన్‌ఓసి పట్టాలు ఇవ్వనందున భూ కబ్జాదారులు ఆక్రమించుకొని మాజీ సైనికులను బెదిరించే కేసులు కూడా తమ దృష్టికి వస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం మాజీ సైనికులకు సంబంధించిన భూములపై వందల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయన్నారు.చరిత్రను తిరగరాసే విధంగా మొదటిసారి మాజీ సైనికులకు న్యాయం చేసే విధంగా మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లు వెంటనే స్పందించి మాజీ సైనికులకు కేటాయించిన భూములకు ఎన్‌ఓసి పట్టాలు ఇప్పించాలని రాష్ట్ర మాజీ సైనికుల తరఫున కోరుతున్నట్లు తాండ్ర కోరారు.వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పడిన తరువాత మాజీ సైనికులకు సంబంధించిన ఇలాంటి క్లిష్టమైన సమస్యలను మాజీ సైనికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.



# ఏడు నెలల్లో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు: మంత్రి అచ్చం నాయుడు



**మామిడికుదురు. ఫిబ్రవరి4. నవభూమి.** సీఎం చంద్రబాబు కృషితో కేవలం 7 నెలల్లోనే 10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని. వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు నాయుడు పేర్కొన్నారు. మల్కిపురం మండలం లక్కవరం ఎం జి గార్డెన్ లో రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఏడు నెలల్లో సీఎం చంద్రబాబు కృషితో 10 లక్షల కోట్లు పెట్టుబడును వచ్చాయని జాబ్ క్యాలెండర్ ఇచ్చాం గ్రూప్ వన్ పోలీస్ ఉద్యోగాలతో సహా స్కూల్ తెరిచే నాటికి 17.500 డి ఎస్సి ఉద్యోగాలు రిలీజ్ చేస్తాం అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవర ప్రసాద్ మాజీమంత్రి పీతల సుజాత శాసనమండలి మాజీ ఉపసభాపతి రెడ్డి సుబ్రమణ్యం నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన్రావు. మార్క్ఫెడ్ డైరెక్టర్ గుండు బో గుల నరసింహారావు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన 'అల్లాబక్షు'



**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి):** :నెల్లూరు నగరంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాబక్షు పాల్గొని.. ఆపార్టీ నాయకులతో కలిసి అట్టహాసంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ముస్లిం మైనార్టీలు,బిసి,ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి కోసం పని చేస్తుందని,నెల్లూరు జిల్లాలో సయ్యద్ షుకూర్,హాసన్ బేగ్ కష్టపడి పార్టీని ముందుకు తీసుకువెళు న్నారని,రానున్న ఎన్నికల్లో నగరంలో



అన్ని కార్పొరేషన్లకు,అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరఫున అభ్యర్థులనునిలబెట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్సాహంతులు జిల్లా కమిటీ సంప్రదించాలని,రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్ నేతృత్వంలో అభ్యర్థులను పరిశీలించి పార్టీ బీఫామ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సయ్యద్ నాసర్,షేక్ హఫీజ్, మైనార్టీ నాయకులు సయ్యద్ నిసార్,మొహమ్మద్ ఇంతియాజ్,షేక్ సలీం,షేక్ మహబూబ్ బాషా,మహిళా విభాగం మచ్చల లక్ష్మి శ్రీ,పాల్గొన్నారు.

# విజయవంతంగా గ్రామసభ



**కుక్కునూరు (నవభూమి)ఫిబ్రవరి 5 :-** ఈరోజు కుక్కునూరు మండలం కేంద్రం నందు గ్రామసభ విజయవంతంగా సాగింది. ఈ సభకు కుక్కునూరు మండల నుండి ప్రతి గ్రామం నుండి వందలాదిగా జనం తండోపతండాలుగా తరలివచ్చారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సమక్షంలో ఈ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఉద్దేశించి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ 41.15 కాంటూర్ లెవెల్ లో ఎవరి పేరైన తొలగిపోయిన,ఇంటి విలువలు సరిగా రాకపోయినా,ఎవరి పేరైనా పరిహారపు జాబితాలో రాకపోయినట్లయితే దరఖాస్తు చేసుకోమని,ఈ విధంగా దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి పరిహారంలో నష్టపోయిన వారికి ఖచ్చితముగా న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు మాట్లడుతూ ఈ మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని అందరికీ పోలవరం పరిహారం ఇప్పించాలని,చిన్న చిన్న ఉద్యోగాల రిత్యా కొంతమంది బయట పట్టణాలకు వెళ్లి ఉద్యోగం చేసుకొని బతికే వాళ్ళ పేర్లు పోలవరం జాబితా నుండి తొలగించారని,వాటన్నిటిని పరిశీలించి వారిని కూడా పోలవరం జాబితాలోకి చేర్చాలని ఎవరికి ఏ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరగాలని పిఓ ని కోరడం జరిగింది. వీటి అన్నిటికి పిఓ సానుకూలంగా స్పందించి వీటన్నిటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలపడం జరిగింది. ఈ సభలో కుక్కునూరు ఎమ్మార్వో,కుక్కునూరు ఎంపీడీవో,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముల్లిశెట్టి నాగేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ,కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుకరాజు,కూటమి నాయకులు కార్యకర్తలు కుక్కునూరు మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈసభను విజయవంతం చేయడం జరిగింది.

# యువి డిజిటల్ ప్రింటింగ్ మిషన్ ప్రారంభం



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని త్రవ్వ కాలువ మహాలక్ష్మి చెట్టు వద్ద రెయిన్ బో ఫ్లెక్సీలో నూతనంగా యువి డిజిటల్ ప్రింటింగ్ మిషన్ను బుధవారం బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త,నామన వెంకట శివ నారాయణ గుంటూరు రైల్వే బోర్డు మెంబర్ పటాన్ రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండలం జనసేనా పార్టీ అధ్యకులు దాసరి యేసు బాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో ఇళ్ళ పథకాలపై సమీక్ష

**మాడుగుల ఫిబ్రవరి 5 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యం లో మంగళవారం సాయంత్రం ఇళ్ళ పథకాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో మంజూరైన ఇళ్ళకు ఈ నెల ఆఖరు లోగా ఇల్లు పూర్తి అయితేనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. మార్చి నెల తరువాత ఇల్లు పూర్తి చేసిన నగదు జమ అయ్యే అవకాశం లేదని అన్నారు. కావున లబ్ధిదారులు ఈ నెల ఆఖరు లోగా ఇల్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలందరికి ఆల్బెండజోల్ టాబ్లెట్లను తప్పనిసరిగా ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** జిల్లాలో 0 నుండి 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికి ఆల్బెండ జోల్ టాబ్లెట్లను తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశం హాల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చేపట్టవలసిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపు రుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో,పాఠశాలల్లో పిల్లలకు నులిపురుగుల మందులను పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో,ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 10వ తేదీన విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోవూరులో విద్యాభివృద్ధికి కృషి చేస్తా

**కోవూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్ల సారధ్యంలో టిడిపి కూటమి అధికారంలోనికి వచ్చాక రాష్టంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ డిగ్రీ కళాశాలలో 5లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ వై కే ఆర్%ం% ఆర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ హరిప్రసాద్ రచించి గాయకులు శ్యామల రావు ఆలపించిన పాటకు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తన పట్ల చూపుతున్న అభిమానం చూస్తుంటే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా మరింత ఉత్సాహంగా పని చేయాలనిపిస్తుందన్నారు. వైకే ఆర్%ం% ఆర్ కళాశాలలో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. విద్యా రంగానికి చేయూతనిచ్చే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కళాశాల అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంచే విద్యాబోధన చేయాలని అధ్యాపకులను కోరారు. కళాశాల విద్యార్థులు భవిషత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తాను సేవకురాలినే కానీ ప్రజలపై పెత్తనం చేస్తున్న నాయకురాలు కానన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ప్రశంసిస్తూ గేయాన్ని రచించిన హరిప్రసాద్,గాయకులు శ్యామల రావులను ఆమె సన్మానించారు. గేయ రచయిత హరిప్రసాద్ పాట ద్వారా తన బాధ్యత గుర్తు చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసూన,ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి, తహసీల్దారు నిర్మలానంద బాబా,పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి,టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,టిడిపి మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి,ఎంపిపి తుమ్మల పార్వతి, జెడ్పిటిసి శ్రీలత,టిడిపి నాయకులు అత్తిపల్లి శివారెడ్డి,జెట్టి మదన్ రెడ్డి,బాలరవి,జమీర్, జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల డిపో పరిధిలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల డిపో పరిధిలోని కొత్త రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు.బుధవారం సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.2022లో కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాకు బాపట్ల జిల్లా కేంద్రంగా మారిందని,అయితే ప్రజల నుంచి డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లా హెడ్ క్వార్టర్స్ అంటే బాపట్ల నుంచి స్టేట్ హెడ్ క్వార్టర్స్,ఇతర ముఖ్య ప్రాంతాలకు బస్సుల ఫ్రీక్వెన్సీ,సర్వీసుల ఫ్రీక్వెన్సీని ఇంతవరకు పెంచలేదన్నారు.కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలని మంత్రిని ఎమ్మెల్యే గారు కోరారు.రవాణా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలు,అభివృద్ధి కోసమే పార్టీ మారాం

## డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వెల్లడి

**నెల్లూరు,ఫిబ్రవరి 5,(నవభూమి)::**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ అసమర్థత, సమన్వయలోపంతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన అనేక మంది పార్టీ మారాల్సిన పరిస్థితి ఏర్పడిందని నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అన్నారు.నెల్లూరులోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికలకు ముందే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో విసిగెత్తిపోయి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. మరి కొంతమంది టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేరళ జడ్జిమెంట్ ను పదే పదే చెబుతున్నారని,ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు చట్టాలు చేసుకునే వెసులుబాటు ఉందన్న సంగతి కాకాణి తెలుసుకోవాలన్నారు.మీడియా సమావేశంలో మీ పక్కన కూర్చున్న కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి 2009లో తెలుగుదేశం పార్టీ తరఫున శాసనసభ్యుడిగా ఎన్నికై రెండు నెలలు కాకాముందే ఆనాటి అధికార కాంగ్రెస్ పార్టీతో జత కలిసిన విషయాన్ని మర్చిపోయారా అని ధ్వజమెత్తారు. కార్పొరేషన్ లో 54 మంది కార్పొరేటర్లకు గాను దాదాపు 40 మంది కార్పోరేటర్లు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారంటే ఇది మీ అసమర్థత కాదా అంటూ ప్రశ్నించారు. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాల్లో చరిత్ర సృష్టించే విధంగా మెజారిటీలు తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో సాధించిందన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకే తాము పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్,సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు షేక్ అస్మా,దేవరకొండ సుజాత, గోగుల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 (నవభూమి ప్రతినిధి):** మంచాల మండల కేంద్రంలోని దండేటికార్ సర్పంచ్ గార్డెన్ లో నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బహదూర్ తో కలిసి మాట్లాడుతూ విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి బూత్ నుండి కనీసం 20 మందికి తగ్గకుండా రావాలని కోరారు. అందుకు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. కావున మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రైతులకు 4 కోడ్ అమలకు వ్యతిరేకంగా ఏఐటియుసి నిరసన ప్రదర్శన

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 5: (నవభూమి ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక బడ్జెట్వ్యవసాయ రైతులకు 4 కోడ్ల అమలుకు వ్యతిరేకంగా ఏఐటియుసి కేంద్ర సంఘం పిలుపుమేరకు జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో నిరసన తెలుపడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మున్సిపల్ సంగం ప్రధాన కార్యదర్శి కె ఏసురత్నం మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వి హరినాధరావు గౌరవ అధ్యక్షులు చల్లపల్లి రాములు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి సాయిలు కుత్బుల్లాపూర్ ప్రజానాట్య మండల అధ్యక్షులు డి బాబు జగద్గిరిగుట్ట బావన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఓ రాములు సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన అట్లాంటా ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

**హైదరాబాద్ 05 ఫిబ్రవరి ( నవభూమి ):** 2024 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి పరిమాణంపరంగా పవర్, ఆటో, ఇన్వర్టర్ డ్యూటీ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీకి సంబంధించి భారత్‌లోనే అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటైన (మూలం: క్రిసిల్ రిపోర్ట్) అట్లాంటా ఎలక్ట్రికల్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం మార్కెట్ల నియంత్రణ సెబీకి పత్రాలను దాఖలు చేసింది. భారత్‌లో 200 మెగా వోల్ట్-యాంప్ (ఎంవీయే) మరియు 220 కిలోవోల్ట్‌లు వరకు సామర్థ్యాలుండే ట్రాన్స్‌ఫార్మర్లను తయారు చేస్తున్న అతి కొద్ది సంస్థల్లో అట్లాంటా ఎలక్ట్రికల్స్ కూడా ఒకటి దీని ప్రకారం రూ. 400 కోట్ల వరకు షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 38,10,895 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. అర్హత కలిగిన ఉద్యోగులకు కూడా షేర్లలో కొంత భాగం రిజర్వ్ చేయబడుతుంది. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 2గా ఉంటుంది.

కృపేష్‌భాయ్ నరహరిభాయ్ పటేల్, నిరాళ్ కృపేష్‌భాయ్ పటేల్, అమిష్ కృపేష్‌భాయ్ పటేల్, తన్మయ్ సురేంద్రభాయ్ పటేల్, నరహరిభాయ్ ఎస్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, పటేల్ ఫ్యామిలీ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్, నిరాళ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, అమిష్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, తన్మయ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్ మరియు అట్లాంటా యూహెచ్‌వీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎల్ఎల్‌పీ ఈ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నాయి.

ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను రుణాల చెల్లింపు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, ఇతరత్రా సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ అయిన అట్లాంటా యూహెచ్‌వీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎల్ఎల్‌పీ 4,35,900 షేర్లనుబీ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన హేమంగ్ హరేంద్ర షా 6,66,560 షేర్లను, నిమిష్ హరేంద్ర షా 7,77,185 షేర్లను, ధవళ్ హర్షద్‌భాయ్ మెహతా 2,17,500 వరకు షేర్లను (అవనీ ధవళ్‌భాయ్ మెహతాతో సంయుక్తంగా ఉన్నవి), గీతాబెన్ హర్షద్‌భాయ్ మెహతా 3,26,250 వరకు షేర్లను (హర్షద్‌భాయ్ అమృత్‌లాల్ మెహతాతో సంయుక్తంగా ఉన్నవి), జిగ్నేష్ సూర్యకాంత్ పటేల్ 13,87,500 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ మరియు యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

# రూ.1.60 కోట్ల విలువైన డ్రగ్స్ స్మగ్లింగ్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైదరాబాద్‌లో సరఫరా చేసేందుకు ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చిన ఓ నైజీరియా దేశస్థుడిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద రూ.1.60 కోట్ల విలువైన 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను హెచ్‌న్యూ డీసీపీ వైవీ సుదీంద్ర బుధవారం విలేకరులకు వెల్లడించారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు పెడ్లర్లు వచ్చారనే సమాచారం మేరకు రంగంలోకి దిగిన హెచ్ న్యూ ఇన్‌స్పెక్టర్ డానియల్, లంగర్‌హౌస్ డీఐ రాజేంద్రప్రసాద్ బృందాలు.. లంగర్‌హౌస్ బాపుఘాట్ వద్ద ఓ నైజీరియా దేశస్థుడిని అదుపులోకి తీసుకున్నాయి. అతని వద్ద 1300 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాయి. పట్టుబడిన వ్యక్తి ఒలీవర్ ఒగోచుకువ్ అలియాస్ జాన్సన్ అలియాస్ జాన్ అలియాస్ ఎంజీగా గుర్తించారు.

ఢిల్లీలో ఉండే మరో స్మగ్లర్, నైజీరియా దేశస్థుడైన ఒయిబో ఆదేశాల మేరకు ఒలీవర్ డ్రగ్స్ తీసుకుని హైదరాబాద్ వచ్చాడు. నైజీరియా నుంచి పెద్ద మొత్తంలో డ్రగ్స్ దిగుమతి చేసుకునే ఒయిబో.. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో స్థిరపడిన నైజీరియన్లకు మాత్రమే వాటిని అధిక మొత్తాల్లో సరఫరా చేస్తుంటాడు. ఇలా ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకుని హైదరాబాద్ వచ్చిన ఒలీవర్.. వాటిని ఎవరికి అందజేయాలనే విషయంలో ఒయిబో ఆదేశాల కోసం ఎదురుచూస్తుండగా పోలీసులకు చిక్కాడు. కాగా,





2009లో బిజినెస్ వీసాపై భారత్‌కు వచ్చిన ఒలీవర్ తొలుత వస్త్ర వ్యాపారం చేసి ఆ తర్వాత డ్రగ్స్ స్మగ్లర్‌గా మారాడు. హెరాయిన్ స్మగ్లింగ్ చేస్తూ ఢిల్లీ పోలీసులకు చిక్కి ఆరేళ్లు జైలు శిక్ష కూడా అనుభవించాడు. 2013లోనే వీసా గడువు ముగిసినా ఒలీవర్ భారత్‌లో అక్రమంగా ఉంటున్నాడు. ఒలీవర్ సెల్‌ఫోన్ డేటా ఆధారంగా ప్రధాన స్మగ్లర్‌ను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

**వ్యాపార విస్తరణ కోసం వచ్చి...**

హైదరాబాద్ సహా దేశంలోని వివిధ నగరాల్లో నమోదైన పలు డ్రగ్స్ కేసుల్లో ప్రధాన నిందితుడైన మౌస్సా కమారా అలియాస్ రోమియో హెచ్‌న్యూ పోలీసులకు చిక్కాడు. హైదరాబాద్‌లో ఆగిపోయిన తన వ్యాపారాన్ని మళ్లీ విస్తరించేందుకు ఓ ఏజెంట్‌ను నియమించుకునేందుకు నగరానికి వచ్చి టోలీచౌకి పారామౌంట్ వద్ద పోలీసులకు దొరికిపోయాడు. సౌత్‌వెస్టు జోన్ డీసీపీ చంద్రమోహన్, హెచ్‌న్యూ డీసీపీ సుదీంద్ర ఈ వివరాలు వెల్లడించారు. ఆఫ్రికాలోని గినియా దేశానికి చెందిన రోమియో నాలుగేళ్ల క్రితం మెడికల్ వీసాపై ముంబై వచ్చాడు.

ముంబై విమానాశ్రయంలో కొకైన్‌తో పట్టుబడి ఆరు నెలలు జైలులో ఉన్నాడు. జైలు నుంచి విడుదలయ్యాక బెంగళూరులో మకాం ఏర్పాటు చేసుకుని హైదరాబాద్ సహా దేశంలోని పలు నగరాలకు డ్రగ్స్ సరఫరా మొదలుపెట్టాడు. సూడాన్‌కు చెందిన హనీన్ ద్వారా రోమియో హైదరాబాద్‌కు డ్రగ్స్ పంపేవాడు. అయితే, గత అక్టోబరులో హనీన్ పోలీసులకు దొరకడంతో రోమియో వ్యవహారం బయటికొచ్చింది. నాటి నుంచి రోమియో పరారీలో ఉండగా అతని కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. అయితే, నెలలుగా వ్యాపారం నిలిచిపోవడంతో హనీన్ స్థానంలో మరొక ఏజెంట్‌ను నియమించుకునేందుకు రోమియో సోమవారం హైదరాబాద్ వచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిఘా పెట్టి రోమియోను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.